# నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 10.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10 + 8 + 4 Pages: 10 + 8 + 4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 336 ‖ వెల (Price) రూ.6.50


అక్షయ తృతీయ

శుక్రవారం, సూర్యోదయం: 5-46, సూర్యాస్తమయం: 6-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: తదియ రాత్రి 2-51 వరకు. నక్షత్రం: రోహిణి పగలు 10-47 వరకు, తదుపరి మృగశిర. వర్జ్యం: సాయంత్రం 4-16 నుంచి సాయంత్రం 5-50 వరకు. రాహుకాలం: ఉదయం 10-36 నుంచి పగలు 12-12 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-21 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-29 వరకు. అమృతకాలం: ఉదయం 7-43 నుంచి ఉదయం 9-15 వరకు, పునర్ అమృతకాలం రాత్రి 1-38 నుంచి రాత్రి 3-12 వరకు. పరశురామ జయంతి, బలరామ జయంతి.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline


## సంతకాలు తీసుకుని రేప్ కేసు పెట్టించారు!



- నాపై లైంగికదాడి జరగలేదు
- ఫిర్యాదు వెనక్కు తీసుకున్న మహిళ
- బీజేపీ నేత సువేందు ఆదేశాలతోనే మహిళలతో ఫిర్యాదు చేయించాం
- బీజేపీ స్థానిక నేత వీడియో వైరల్
- 'సందేశ్‌ఖాలీ' కేసులో కీలక మలుపు

› 2

## సామాన్యుడి నేల విమానం ప్రైవేటు!



- కేంద్రం నిర్వాకంతో ప్రైవేటు చేతుల్లోకి రైలుబండి
- వచ్చే నెల 4న కేరళలో తొలి ప్రైవేటు రైలు షురూ
- లాభాలు వచ్చే రూట్లలో మరో 151 ప్రైవేట్ రైళ్లు
- ఇదే జరిగితే సామాన్యులపై చార్జీల భారం తప్పదు
- ఇప్పటికే రైల్వే భూములను లీజుకిచ్చిన కేంద్రం
- సీనియర్ సిటిజన్లకు టికెట్ రాయితీలోనూ కోత

› 2



## తెలంగాణ విద్యార్థి అమెరికాలో అదృశ్యం

› 4

- ఈ నెల 2 నుంచి కనిపించకుండా పోయిన రూపేశ్ చంద్ర చింతకింది
- గత నెలలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన హైదరాబాదీ అర్ఫత్

## మన దేశంలో నీగ్రోలున్నారు!

- ప్రోటో ఆస్ట్రేలియన్, మంగోలియన్ తరగతి ప్రజలు కూడా ఉన్నారు › 5
- కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ వివాదాస్పద వ్యాఖ్య
- పిట్రోడా జాతి వివక్ష వ్యాఖ్యల్లో తప్పేమీ లేదన్నట్టు సమర్థన






## • వికసించిన పద్మాలు





ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకుంటున్న ప్రముఖ నటుడు చిరంజీవి, పద్మశ్రీ పురస్కారాన్ని అందుకుంటున్న సాహితీవేత్త కూరెళ్ల విఠలాచార్య

# బీజేపీకి సిట్టింగ్ ఫికర్!

### ఓటమి భయంతో ప్రతి ముగ్గురిలో ఒకరికి టికెట్ కట్

### 110 మందికి దక్కని చాన్స్.. 11మంది మంత్రులకు కూడా

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి భయంతో అధికార బీజేపీ పెద్దయెత్తున సిట్టింగ్‌లకు టికెట్లను నిరాకరించింది. ఎన్డీయే కూటమిలో ప్రధాన పక్షమైన బీజేపీ నుంచి దాదాపు 450 నియోజకవర్గాల్లో అభ్యర్థులు బరిలోకి దిగగా.. ఇందులో 130కి పైగా సీట్లలో పార్టీ అధిష్ఠానం కొత్తవారినే ఎంపిక చేసింది. సిట్టింగ్‌లపై ఉన్న వ్యతిరేకత.. ఫలితాలపై ప్రభావం చూపించవచ్చన్న కారణంతోనే దాదాపు 110 మందిని బీజేపీ తప్పించినట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సిట్టింగ్ ఎంపీ మరణం, శాసనసభకు ఎన్నికవ్వడం, అనారోగ్యం, పార్టీ ఫిరాయింపు తదితర కారణాలతో మరో 20 స్థానాల్లో బీజేపీ కొత్తవారిని తీసుకొచ్చినట్టు చెప్తున్నారు. అయితే, ఏడాది కిందట జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో 20 శాతం సిట్టింగ్‌లకు టికెట్లను నిరాకరించినప్పటికీ.. బీజేపీకి విజయం దక్కలేదు. ఇప్పుడు కూడా అదే రిపీట్ కావొచ్చన్న వార్తలు వస్తున్నాయి. మూడు దఫాల్లో జరిగిన పోలింగ్‌లో ఓట్ల శాతం తగ్గడాన్ని చూస్తే, బీజేపీకి హ్యాట్రిక్ విజయం సాధ్యంకాకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా › 5వ పేజీలో

# కమలం 'చేతి'లో!

### రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్



- 2 పార్టీల 'పరస్పర సహకార' రాజకీయం
- కేసీఆర్ పదేండ్లు అడిగినా ఇవ్వని ప్రాజెక్టులు
- రేవంత్ ఒక్కసారి ఢిల్లీకి వెళ్లగానే మంజూరు
- ప్రచారంలోనూ పైపై విమర్శలకే పరిమితం
- కాంగ్రెస్ వైఫల్యాలపై నోరువిప్పని బీజేపీ
- బీజేపీ రాష్ట్ర ఎంపీలపై నోరెత్తని కాంగ్రెస్

లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల మధ్య ఉత్తుత్తి పోరాటం నడుస్తున్నదా? బీఆర్‌ఎస్‌ను గెల్వనివ్వకూడదనే ఏకైక లక్ష్యంతో రెండు పార్టీలు మిలాఖత్ పాలిటిక్స్ చేస్తున్నాయా? గత నాలుగైదు నెలలుగా జరుగుతున్న పరిణామాలు ఈ రకమైన సందేహాలనే కలిగిస్తున్నాయి. నువ్వు కొట్టినట్టు చెయ్యి, నేను ఏడ్చినట్టు చేస్తా అన్న రీతిలో కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్ర రాజకీయం తమచుట్టూ మాత్రమే తిరిగేలా చేసుకోవడానికి ప్రయత్నించాయి. అయితే కేసీఆర్ బస్సుయాత్ర పేరుతో ప్రజల్లోకి రావడంతో వాటిఎత్తుగడలు విఫలమయ్యాయి. › 2

## కాంగ్రెస్, బీజేపీలపై

# బీసీ ధిక్కారం

- ఆ రెండు పార్టీలతో బలహీనవర్గాలకు తీరని అన్యాయం
- రాజ్యాధికారంలో సముచిత వాటా ఇవ్వడం లేదన్న ఆగ్రహం
- ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకుంటున్నారని ఆవేదన
- బీఆర్‌ఎస్‌తోనే హక్కులు సాధ్యమంటున్న సామాజిక వర్గాలు

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని బడుగులు పిడికిలెత్తారా? కాంగ్రెస్, బీజేపీలపై బీసీలు తిరుగుబాటు జెండా ఎత్తారా? అంటే జరుగుతున్న పరిణామాలు అవుననే అంటున్నాయి. ప్రాంతీయ పార్టీల ద్వారా తమ హక్కులు సాధించుకున్న బీసీలు.. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలకే అండగా నిలుస్తున్న దృశ్యాలు దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయని, తెలంగాణలోనూ ఇదే ధోరణి ఉన్నదని సామాజిక పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. సాధించుకున్న హక్కులను కాపాడుకోవడం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందన్న భావన బలహీనవర్గాల్లో బలంగా వ్యక్తమవుతున్నదని చెప్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలు కేవలం ఎన్నికల సమయంలోనే బీసీ రిజర్వేషన్లు, కులగణన తదితర అంశాలను తెరమీదికి తెచ్చి ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయని, ఈ విషయాన్ని గ్రహించిన బీసీలు బీఆర్‌ఎస్ వైపు సమీకృతులవుతున్నారని వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీల కాళ్లు విరగగొడితే,




బీజేపీ ఏకంగా తినే చేతులనే తెగనరికిన చందంగా వ్యవహరిస్తున్నదనే ఆవేదన వారిలో వ్యక్తమవుతున్నది.

**అక్కున చేర్చుకున్న బీఆర్‌ఎస్ వైపే బీసీలు**

'రాజ్యాధికారంలో బీసీ వాటా' అనే నినాదాన్ని పరిపూర్ణం చేసిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందని సామాజిక విశ్లేషకులు చెప్తున్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రమే అయినా పరిపాలనలో సామాజిక న్యాయాన్ని కేసీఆర్ పాటించినంతగా మరెవ్వరూపాటించలేదన్న భావన బలహీనవర్గాల్లో వ్యక్తమవుతున్నది. దీంతో పార్లమెంట్ › 5వ పేజీలో



## కాసానికి జైకొట్టిన బీసీ సంఘాలు

› 5

**సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రకటన**





